# వెంకటేశ్వర విశ్వ విద్యాలయ పూర్వ విద్యార్థుల సమాగమం



విదేశాలలో ఉన్నతోద్యాలలో ఉన్నా, తమ మిత్రులను మర్చిపోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు ఇటీవల సమావేశమై, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. డల్లాస్‌లోని ఇర్వింగ్‌లోగల అవర్‌ప్లేస్ ఇండియా రెస్టారెంట్‌లో ఈ సమావేశం జరిగింది. విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థి, ప్రస్తుత టుడా చైర్మన్ శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలువ విశ్వవిద్యాలయ ఎన్ఆర్ఐ పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ గోపిరెడ్డి చిల్లకూరు సభకు ఆహ్వానం పలికారు. విద్యార్థి జీవితంలోని మధురానుభూతులను, తమ మనసులోని చెదరని గుర్తు వేసిన సంఘటనలను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ ప్రసంగాలలో నెమరువేసుకున్నారు. అమెరికాలో తొలి అవధాని, స్థానిక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జగదీశ్వరన్ పుదూర్ భాస్కరరెడ్డి మీద ఆసు కవిత్వం చెప్పి అలరించారు. అనంత్రరం భాస్కరరెడ్డి విశ్వవిద్యాలయంలో తన అనుభవాలను వివరించారు. ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం అధ్యక్షురాలు శ్రీమతి శ్యామల రుమాళ్ళ, ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం ఎలక్టెడ్ ప్రెసిడెండ్ శ్రీధర్ కోర్సపాటి, తానా కార్యదర్శి తోటకూర ప్ర సాద్, ఆటా రీజనల్ కో ఆర్డినేటర్ గుర్రం శ్రీనివాసులరెడ్డి తదితరులు భాస్కరరెడ్డిని ఘనంగా



సన్మానించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు విశ్వనాథం పులిగండ్లను భాస్కరరెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఎన్ఆర్ఐ పూర్వ విద్యార్థుల వెబ్‌సైట్ (ఎస్‌వియుఅలూమ్ని.ఆర్గ్) ప్రారంభించారు. సురేష్ మండువ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.